నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

గురువారం 30 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 30, 2023 | KARIMNAGAR | 3

## ఓటేద్దాం రండి



ఓటు.. మన చేతిలో వజ్రాయుధం. ప్రజాస్వామ్య వ్యవస్థలో బ్రహ్మాస్త్రం. ఒక మంచి నాయకుడిని ఎన్నుకోవడానికి ఇదే శక్తివంతమైన ఆయుధం. అదే మెరుగైన సమాజానికి బాటలు వేస్తుంది. మీ, మీ పిల్లల భవిష్యత్తు నిర్ణయిస్తుంది. ఇప్పుడా అస్త్రం సంధించే సమయం ఆసన్నమైంది. ఓటరు మహాశయులారా ఈ రోజు మీదే. మీకు మేలుచేసిందెవరో ఆలోచించండి. ఆగమాగం కాకుండా విచక్షణతో ఓటు వేయండి.



ఉమ్మడి జిల్లాలో నియోజకవర్గాల వారీగా అభ్యర్థులు, ఓటర్ల సంఖ్య వివరాలు

| నియోజకవర్గం | అభ్యర్థులు | ఓటర్ల సంఖ్య |
|---|---|---|
| కరీంనగర్ | 27 | 3,55,054 |
| చొప్పదండి | 14 | 2,32,990 |
| మానకొండూర్ | 10 | 2,21,613 |
| హుజూరాబాద్ | 22 | 2,49,558 |
| హుస్నాబాద్ | 19 | 2,42,177 |
| జగిత్యాల | 15 | 2,31,468 |
| కోరుట్ల | 15 | 2,40,855 |
| ధర్మపురి | 15 | 2,26,880 |
| పెద్దపల్లి | 17 | 2,54,266 |
| రామగుండం | 23 | 2,21,019 |
| మంథని | 21 | 2,36,442 |
| సిరిసిల్ల | 21 | 2,44,426 |
| వేములవాడ | 16 | 2,22,251 |



కరీంనగర్: పోలింగ్ సామగ్రిని చూసుకుంటున్న సిబ్బంది

.. 2లో



కరీంనగర్: కేడీసీసీబీలో ప్రత్యేక అలంకరణతో మోడల్ పోలింగ్ కేంద్రం

# నేడే పోలింగ్

## అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం

## ఉదయం 7 నుంచి సాయంత్రం 5దాకా పోలింగ్

- నాలుగు అసెంబ్లీ స్థానాల బరిలో 73 మంది అభ్యర్థులు
- 10,59,215 మంది ఓటర్ల చేతిలో భవితవ్యం
- జిల్లావ్యాప్తంగా 1,338 కేంద్రాలు
- జిల్లాలో 289 సమస్యాత్మక కేంద్రాలు
- విధుల్లో సుమారు 4,872 మంది సిబ్బంది
- మూడు వేల పోలీసు బలగాలతో భద్రతా ఏర్పాట్లు

**3న ఓట్ల లెక్కింపు**

అసెంబ్లీ సంగ్రామానికి సర్వం సిద్ధమైంది. నేడు జరిగే ఎన్నికల సమరానికి జిల్లా యంత్రాంగం రెడీ అయింది. కరీంనగర్, హుజూరాబాద్, మానకొండూర్, చొప్పదండి నియోజకవర్గాల్లో గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 దాకా పోలింగ్ జరగనుండగా, అందుకు అన్ని ఏర్పాట్లూ చేసింది. మొత్తంగా 1,338 పోలింగ్ కేంద్రాలకు అవసరమైన సిబ్బందిని బుధవారమే పంపింది. జిల్లాలో 289 సమస్యాత్మక కేంద్రాలను గుర్తించింది. నాలుగు నియోజకవర్గాల పరిధిలో 73 మంది అభ్యర్థులు బరిలోకి దిగగా, 10,59,215 మంది ఓటర్లు వీరి భవితవ్యాన్ని తేల్చనున్నారు. ఎన్నికల నిర్వహణకు 4,872 మంది సిబ్బంది, అధికారులు విధులు నిర్వర్తిస్తుండగా, మూడు వేల మంది పోలీసులు బందోబస్తులో తలమునకలు కానున్నారు. పోలింగ్ తర్వాత ఈవీఎంలను స్ట్రాంగ్ రూంలకు తరలించనున్నారు.

-కరీంనగర్, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ)

## బండీ.. భాగ్యలక్ష్మి ఆలయంలో ప్రమాణం చేస్తావా..?

### తడి బట్టలతో ఇద్దరం వెళ్దాం.. వచ్చే దమ్ముందా..? డబ్బులు, మద్యం పంచిందే నువ్వు

.. 12లో



కరీంనగర్: మాట్లాడుతున్న మంత్రి గంగుల కమలాకర్

- ఎన్నికల నిబంధనలను తుంగలో తొక్కింది నిజం కాదా..?
- బండి సంజయ్‌కు మంత్రి గంగుల సవాల్
- స్వయంగా ఆయనే డబ్బులు పంచడానికి కొత్తపల్లికి వెళ్లినట్లు సీసీ కెమెరాల్లో రికార్డైందని వెల్లడి
- రికార్డులను బయట పెట్టిన గంగుల
- ఎమ్మెల్యే కాక ముందే ఇంతా గుండాయిజమా
- ప్రజలారా ఆలోచించి ఓటు వేయండి
- విలేకరుల సమావేశంలో విజ్ఞప్తి

## ప్రజలే నా బలం.. బలగం

- చివరి శ్వాస వరకు ప్రజా సేవ చేస్తా
- చావునోట్ల తలపెట్టి తెలంగాణను సాధించిన నాయకుడు కేసీఆర్
- చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రవిశంకర్

.. 12లో

## ఒక్క అవకాశం ఇవ్వండి

.. 12లో

- అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా
- రూ.వెయ్యి కోట్లతో హుజూరాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా
- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి